# స్వర్ణోత్సవం

ఆకెళ్ళ శివప్రసాద్



స్వాతంత్ర్యపు స్వర్ణోత్సవాల సందర్భంగా వేడుకలు ఘనంగా జరపాలని ఆఫీసంతా ఏకగ్రీవంగా నిర్ణయించుకున్నామ్. బుల్లి భారతదేశం లాంటి మా ఆఫీసులో ఈ మధ్య విత్ఔట్ ఓటింగ్‌తో తీసుకున్న నిర్ణయమిదే. హెడ్డాఫీసు వారికి రాస్తే వారు రవ్వంత దేశభక్తితో 'నూ' అన్నారు.

యాభై ఏళ్ళ కొక్కసారి వచ్చే హడావిడి కావడంతో, యాభై ఏళ్ళు పైబడిన వాళ్ళు సైతం వుత్సాహం చూపెట్టారు. యాభై ఏళ్ళుగా పెండింగ్‌లో వున్న ఫైళ్ళని పక్కకి జరిపి 'వేడుకలొచ్చే' అంటూ కోలాహలం ప్రారంభించారు.

సర్కార్ వారి దయవల్ల పనితో సంబంధం లేకుండా జీతం వచ్చేస్తోంది. స్వర్ణోత్సవం పేరు చెప్పి ఈ రెండున్నర నెలలు అటెండెన్స్ రిజిస్టర్‌లో అనవాయితీ ప్రకారం ఓ పోటుపొడిచి అడ్డమైన పనుల మీద అడ్డమైన రోడ్లు చుట్టేయొచ్చు.

"ఎలా చేద్దామంటారు?" ఎవ్వరూ ముంగిలా పదవి కోల్పోయిన పార్టీ అధ్యక్షుడిలా వుంటే మా బాస్ ఆఫీసు మధ్యలో ఏర్పాటు చేసిన 'సభ'లో అన్నాడు.

"రోజులో సగం ఆఫీసులో వుందామ్... సగం బైట తిరుగుతామ్..." అఫిషియల్‌గా హాఫ్ డే ఎగ్గొట్టేయచ్చు అన్నట్టుగా అన్నాడు పరాం

కుశం, చీటీలు, ఫండులు వడుపుతుంటాడు. ఒక్క రోజు షమలు మర్నాడు ఎక్కువగా వున్నాయనిపిస్తే ముందు రోజే సంతకం పెట్టేసే మహానుభావుడాయన.

"హాఫ్‌డేనా?" మరొకరు మరొకరు అయితే ఉరిమి తినివిసేటట్టు చూసే ఆఫీసర్, ఆయన చీటీ కూడా పరాంకుశం దగ్గర వుండడం వల్ల ప్రశ్నిస్తున్నట్టు మొహంపెట్టి సపోర్టుగా అన్నాడు.

"అవునండి... వేడుకలకి చందాలు కలెక్ట్ చేయాలిగా... ఆఫీసులో కూచుంటే డబ్బులు ఎలా వస్తాయి?... హెడ్డాఫీసు వారిచ్చే ఫండ్స్ ఏమూలకి సరిపోతాయి?". తక్కువ ఎదురు ప్రశ్న వేసేసరికి

"అవునవును..." అంటూ అక్కడెవ్వరో రాజ్యాంగాన్ని ఏకగ్రీవంగా ఆమోదించినట్టు ఆమోదించారు. ఆ ఆమోదించడంలో చందాల వసూల మీద కన్నా హాఫ్‌డే ఎత్తేయడం మీద ఎక్కువ ఆసక్తి వున్నది వేరే విషయం.

"సరే... వర్క్ అప్‌టుడేట్ చేయాలి. కనీసం 1947లో బ్రిటీషు వాళ్ళు పూర్తి చేయకుండా వెళ్ళిన పెండింగ్ ఫైళ్ళైనా పూర్తి చేయాలి. "పెండింగ్‌కి కారణమయిన లంబోదరంవైపు చూస్తూ అన్నాడు. ఆయన వాగ్దానాలు చూసే నాయకులకి ప్రతీక. పనితక్కువ, వాగుడు ఎక్కువ.

"అస్సలు నన్నడిగితే బ్రిటిషువాళ్ళు దారుణమైన తప్పు చేశారండి. అగష్టు పద్నాలుగు అర్ధరాత్రి స్వాతంత్ర్యమని ప్రకటించారు. ఓ పదిహేను రోజులు ఆలస్యంగా ప్రకటించి ఆ నెల ఫైళ్ళని పూర్తిచేసి వుంటే బాగుండేది." ఎప్పటిలాగే తెల్ల దొరలచే తప్పని తెల్ల కాగితమ్మీద పెన్నుపెట్టని తనదేమాత్రం కాదని మరోసారి చెప్పాడు. వేరే సందర్భమైతే చర్చ జరిగేది. ఇప్పుడు ఎవరూ పట్టించుకోలేదు.

"గ్రాండ్‌గా చేయాలి... వుద్యోగ సోదరులందరూ సహకరించాలి." అంటూ, రెచ్చిపోయాడు కాంగ్రెస్, అనుబంధ యూనియన్ లీడర్.

"కామ్రేడ్స్... ఈ బూర్జువా స్వర్ణోత్సవాలతో మనకేం వస్తుంది?... ఎక్కడైతే ఎండు డొక్కలు మలమల మాడుతుంటాయో, ఎక్కడైతే పిడికెడు మెతుకులు ఆకాశ గగనాలు అయ్యాయో, ఎక్కడైతే గుక్కెడు నీళ్ళు అగమ్యగోచరమయ్యాయో, అక్కడ వేడుకలేమిటి? విశేషాలేమిటి?..."అప్పుడే లోపలికి వచ్చిన ఎర్ర మార్తండ అన్నాడు. విప్లవానికి నిదర్శనంగా కన్పించే దుస్తులు, కన్పించని దుస్తులు ఎర్రని ధరిస్తుంటాడు. "హాఫ్‌డే... హాఫ్‌డే... పర్మిషన్ వుంది" వెనక నుండి ఎవరో భుజమ్మీద గిల్లారు.

"నిజమే... హాఫ్‌డే నిరసన వ్యక్తం చేస్తూ బైటాయిద్దామ్." అన్నాడు.

"నిరసనకైతే పర్మిషన్ కట్..." పలకరించలేదని అలిగి ప్రభుత్వాన్ని పడగొట్టిన దేశంలోనే తమున్నట్టుగా బల్లకొట్టి అన్నాడు. ఆయనకి ఎరుపంటే భయం కాదుకానీ, కోపం అంచేతే 'రెడ్‌యింక్' పెట్టవలసిన సంతకాలు కూడా 'బ్లూ యింక్'తో పెడ్తుంటాడు.

ఎర్ర మార్తాండ్ని అంతా చుట్టుముట్టారు. బ్రతిమాలారు.

"సరే... మీ అందరి కోసం ఒప్పుకుంటున్నా..." మార్తాండ తనకీ 'కిచిడీ'లో గుర్తింపు వుందని సంబరపడిపోతూ అన్నాడు.

"మీలో మీరే మాట్లాడేసుకుంటున్నారు... మా సంగతి పట్టించుకోవడంలేదు..." మహాయిదిగా సిగ్గుపడ్తూ ముందుకు వచ్చింది ఝాన్సీరాణీ. ఆడవాళ్ళ బాత్రూమ్‌లలో సదుపాయాలు సరిగ్గా లేవని మగరాయుళ్ళ కాలర్ పట్టుకుని బాత్రుమ్‌ల్లోకి ఈడ్చుకుపోయి కంపు తడాఖా ముక్కులు పగిలిపోయేటట్టు చూపించిన ఘనత ఆవిడకుంది.

"లేడీస్ ఫస్ట్..." అట్టే ఆలస్యం చేయకుండా మా బాగ్ అన్నాడు. బాత్రూమ్‌ల కంపు రయ్‌మని ముక్కుకు తాకినంత విలవిలలాడిపోతూ అన్నాడు.

"అయితే ఓ ఐడియా... స్వర్ణోత్సవం సందర్భంగా ఆడవాళ్ళంటే దేశానికి ఆడబడుచులు కనుక అందరికి కొత్త చీరలు "కావాలి..."

"సులభవాయిదాలమీద చీరలు యిస్తాను..." ముఖ్య శాఖతోపాటు అనుబంధ శాఖని కూడా పోషిస్తున్నట్టు వుద్యోగంతోపాటు చీరల బిజినెస్, రవికెల బిజినెస్సు చేస్తున్న 'బట్టల త్రిమూర్తులు' అన్నాడు.

"ఆడమగా అంతా సమానమే. ఆడవాళ్ళు ఆడబడుచులయితే మొగవాళ్ళు అల్లుళ్ళు..." హక్కులు తప్ప బాధ్యతలు తెలీని సగటు పౌరుడిలాంటి ఓ టైపిస్టు అన్నాడు.

"నిజమే..." అత్యధికమెజారిటీ మద్దతు లభించింది. కుర్తా పైజామా ఖద్దరులో బావుంటుందనుకున్నారు. అట్టే చర్చ జరగకుండా గుట్టుచప్పుడు కాకుండా జరిగిపోతున్న కుంభకోణాల జాబితాలో చేరిపోయింది.

"ఫండ్స్?"

"కలెక్ట్ చేస్తామ్... హెడ్డాఫీసు నుండి సంపాదిస్తామ్..." వరద బాధితులకి కలెక్ట్ చేసిన బియ్యం, బట్టలు 'స్వయం సమృద్ధి' కోసం వుపయోగించే మంత్రివర్యులకి తామేమీ తక్కువ కాదన్నట్టుగా, స్వర్ణోత్సవాల కలెక్షన్‌లలో భారీగా ఆఫీసు స్టాఫ్ బట్టలకి కేటాయించారు. బట్టల త్రిమూర్తులకి యింకో సైడ్ బిజినెస్‌గా కుట్టడం కూడా వుంది కనుక కొరతలు నిలబెట్టి తీసేసుకున్నాడు.

ఖద్దరు విషయంలో భిన్నత్వంలో ఏకత్వం. కనిపించింది. ఆ తరువాత–

ఏఏ స్వీట్స్ చేయించాలి, ఏటైంలో కాఫీ, టీలు సేవించాలి, ఏరకంగా చందాలు కలెక్ట్ చేయాలి, ఏఏ ప్రాంతాలకి చందాల కోసం ఎవరెవరు వెళ్ళాలో, భారత దిన పట్టం పటం పట్టుకుని ఏ విధంగా దాడి జరపాలని స్మగ్లర్స్ ముఠా ఆలోచించినట్టు, నగర పటం పట్టుకుని ఏరియాలు సెలక్ట్ చేసుకున్నారు. ఆపైన, తమ నిర్ణయాలకి స్వపర కుచమర్ధనాలు చేసేసుకున్నారు. అటుపిమ్మట, చెదురు మదురు సంఘటనలతో, అరుపులు, కేకలతో 'ప్రశాంతంగా' ముగిసిన పార్లమెంట్ సమావేశం పూర్తి చేసి కదులుతుండగా–

"అసలు..." అంటూ బావూజీగారు ఏదో చెప్పబోయారు. ఆఫీసులో పని విషయంలో ఆయనే పెద్దదిక్కు. ఆయన్ని పట్టించుకునేవాడే లేడు.

"యిప్పటికే ఆలస్యమయింది." అంటూ జీరో అవర్‌లో ఇబ్బంది కరమైన ప్రశ్న అడిగితే స్వర్ణోత్సవాల స్ఫూర్తి దెబ్బతింటుందంటూ అంటూ విడిపోయారు!

* * *

ఆ తరువాత తుపాకి బోర్లుకైనా ఎవరైనా దొరికితే ఒట్టు. 'అసలు' అంటూ బావూజీగారు అంటూనే వున్నారు.

స్వంత పనుల హడావిడిలో సగటు భారతీయ వుద్యోగి వుండగానే స్వర్ణోత్సవాలు వచ్చేశాయి!!

* * *

## నగ్మా చెల్లెలు

### నిర్వాకం

తనకి బేరాలు తగ్గేసరికి నగ్మా చెల్లెల్ని రంగంలో దింపింది. కొత్త వాళ్ల కోసం చూస్తున్న ( పాత వాళ్లయితే తెరమీద తనని డామినేట్ చేసి పారేస్తారన్న భయంతో) అక్షయ్ ఖన్నా 'డోలీ సజాకే రఖ్‌నా' సినిమాలో నగ్మా చెల్లెలు జ్యోతిక ని పెట్టుకున్నాడు. అయితే ఈ పిల్ల సినిమాలో అక్షయ్‌కి అమ్మలా కనిపించే సరికి ఏం. చేయాలో తెలీక బేర్ మంటున్నాడు.





## నాటకాలు వేస్తానంటున్న ట్వింకిల్

ప్రస్తుతానికి సినిమాల్లో బిజీగా ఉన్నా, నిజమైన నటనకి ప్రాణం పోయాలంటే నాటకాలే సరైనవని అంటోంది ట్వింకిల్ ఖన్నా. తొందరలోనే తానూ నాటకాల్లో యాక్టివ్‌గా పాల్గొంటానంటోంది. తద్వారా షబానాఆజ్మీ లాగా ఇంటర్నేషనల్ ఫేమ్ సంపాదించాలని ఉందట. ఉన్న కాస్త ఖాళీ సమయాన్ని కొవ్వొత్తుల కంపెనీ కోసం ఉపయోగిస్తుంటే ఇంకా నాటకాలకి టైమెక్కడ ఉంటుంది?

దేశంలో వున్న హడావిడంతా ఆ ఆఫీసులోనే వుంది.

అప్పటికే, పాత ఫైళ్ళ నుండి దోమలు, ఈగల్ని బొద్దింకలు లాంటి కీటక సంతతిని నివారించే ప్రయత్నంలో మందులు చల్లారు.

నాలుగు గోడలతోపాటు, ఫ్లోర్‌కి కూడా పనిలో పని సున్నం కొట్టించారు.

స్వతంత్ర దేశంలో అందరూ సమానులే అంటూనే క్యాజువల్ ప్యూన్‌లుగా వచ్చిన యిద్దరి కుర్రాళ్ళకి నిద్ర లేకుండా వెట్టిచాకిరీ చేయించారు. ఆఫీసులో రంగు ముగ్గులు వేశారు.

మొగవాళ్ళు అందరూ దీశవ అల్లుళ్ళ సోదాలో ఖద్దరు కుర్తా పైజామాలతో, నెహ్రూగారు ఓవైపున గులాబీ పువ్వు పెట్టుకుంటే రెండు వైపులా రెండు పువ్వులు పెట్టుకున్నారు.

ఆడవాళ్ళు, ఆడబడుచుల్లా రెచ్చిపోయి గళ్ళ చీరలు కొనేసుకున్నారు. నిరసన వ్యక్తం చేస్తున్న 'మార్తండు' స్వీట్లు సప్లయ్ చేసే కాంట్రాక్టు వచ్చేసరికి మారుతికారులో తిరుగుతూ 'దాస్ కాపిటల్' మీద ఉపన్యసించే లీడర్‌లా రెచ్చిపోయాడు.

టీలు, కాఫీలు అయ్యాయి. బాసుగారు వచ్చారు.

"అసలు..." బాపూజీగారు అరిగిపోయిన రికార్డులా అంటూండేసరికి, ఇహ బాగోదని—

"ఏమిటి" అని అడిగాడు బాస్.

"కొత్త జెండా" అంటూండగా—

"కొత్త ఎజెండా లేనప్పుడు కొత్త జెండా ఎందుకు?" ఎవరూ అన్నారు.

"అవునుకదూ... అసలు జెండా ఎగరేయొట్టు..." తక్కున అప్పుడే ఏదో గుర్తొచ్చినట్టు అన్నారొకరు.

హడావిడిలో జెండా గురించి ఎవరూ పట్టించుకోలేదు. అన్ని పనులు పంచుకున్నారుగానీ జెండా పని ఎవరూ 'వూహించలేదు.'

"ఎగరేయాలి... కదా...' అంటూ బాగ్ కదులుతుండగా—

"ఒక క్షణంసార్... జెండా వెతికి పిలుస్తాం... మీరు ఈ మధ్య యింకోరౌండ్ కాఫీ లాగించండి" అంటూ కదిలారు ఆఫీసు ఫైళ్ళవైపు.

"జెండా... జెండా... జెండా?" హడావిడిగా వెతకడం మొదలుపెట్టారు.

"వెతకండి..."

"వెతకండి."

ఆఫీసు అష్టదిక్కులు అన్వేషణ ప్రారంభమయ్యింది.

ఫైలు కదిపారు. బల్లలు, కుర్చీలు జరిపారు. కల్తీ మందులు తిన్న బొద్దింకలు రెక్కలు విప్పాయి. దోమలు ఈగలు నిద్రలేపాయి. క్షణాల మీద యాభైఏళ్ళు వొచ్చినా ఇంకా అస్తవ్యస్తంగానే వున్న దేశంలా చిందరవందరగా తయారయ్యింది.

"ఇదిగోండి..." ఓ మూలనుండి బాపూజీగారు జెండా బైటకి లాగారు. అంతే, జెండాని బాస్ గారు ముందు చూపెట్టి 'పేరు' కొట్టేదామని, అమాంతం ఓ నలుగురు బాపూజీగారి చేతి మీంచి జెండాని లాక్కున్నారు.

అసలే జీర్ణంగా వున్న జెండా రవ్వంత పర్రుమంది. ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. రాజ్యాంగ రక్షకుల్లా బాస్‌గారికి జెండాని చూపి ఓ కర్రకి కట్టారు. కర్రని నిలబెట్టారు. జెండాని సంచిలా చేసి పూలు వేశారు. శిథిలావస్థలో వున్న జెండాలోంచి సగం పూలు కిందపడ్డాయి. అదీ పట్టించుకోలేదు.

బాగేని పిలిచారు. ఆయన జెండాని కర్రని కలిపి లాగారు. బొత్తిగా దేశభక్తి నశించిపోయిన బాస్ వైపు గుర్రుగా కర్రచూసి ఓ మొట్టికాయ వేద్దామనుకుని బాస్ బుర్రమీద పడబోయింది.

అవినీతి నాయకుడికి కూడా 'జెడ్' క్యాటగిరి రక్షణ వున్నట్టుగా ఓ ముగ్గురు, కర్రని జెండాని పట్టుకున్నారు. కర్రని బలవంతంగా నిలబెట్టారు.

అంతా ప్రజాస్వామ్య రక్షకులుగా చప్పట్లు కొట్టారు. వాలిపోతున్న కర్రమీద శిథిలమయిపోయిన జెండా ఎగురుతూంది.

కార్యక్రమం అయిపోయిందని స్టాఫ్ బిల్లబిలమంటూ అధికారంలో వున్నప్పుడే అందినంత జార్చుకునే నేతల్లా మిఠాయిల వైపు కదిలారు.

అప్పటిదాకా ఓర్పుగా వున్న బాపూజీగారు మాత్రం వేగంగా కొత్త జెండా తీసుకురావడానికి బైటకి కదిలారు.

## కాశ్మీర్ పై మరో సినిమా

'కరీబ్' సినిమా ఆశించినంత డబ్బు తేలేకపోయినా విధు వినోద్‌చోప్రాకి మంచి పేరే సంపాదించింది. అతని తరువాత సినిమా 'కాశ్మీర్'ని నిజంగా కాశ్మీర్‌లో నిర్మించడానికి అన్ని రకాలా సహాయసహకారాలు అందిస్తామని అక్కడివారు అంటున్నారట. అమితాబ్ బచ్చన్, అక్షయ్ ఖన్నాలు నటిస్తున్న ఈ చిత్రం 1999 ఏప్రిల్‌లో మొదలవుతుంది.

